# Visit of Smt. Meenakashi Lekhi, MoS (External Affairs & Culture) to Panama, Honduras, Chile (April 28 - May 05, 2022)

May 08, 2022

## ఎంఓఎస్ (విదేశీ వ్యవహారాలు & సంస్కృతి) శ్రీమతి మీనాక్షి లేఖి, పనామా, హోండురాస్, చిలీ పర్యటన (ఏప్రిల్ 28 – మే 5, 2022)

మే 08, 2022

1. విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి (ఎంఎల్), 2022 ఏప్రిల్ 28 - మే 5 తేదీల్లో పనామా, హోండురాస్ మరియు చిలీలో పర్యటించారు.

2. 2022 ఏప్రిల్ 28 – మే 1 తేదీల్లో తన పనామా పర్యటన సందర్భంగా ఎంఓఎస్ (ఎంఎల్), పనామా విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ Ms. ఎరికా మౌయిన్స్‌ను కలుసుకుని, ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పనామా ప్రభుత్వ మంత్రి గౌరవనీయ Ms. జనినా తెవానీ కూడా చర్చల్లో పాల్గొన్నారు. వాణిజ్యం మరియు పెట్టుబడులు, ఆరోగ్యం మరియు ఔషధాలు, ఆయుష్, ఐటీ, అంతరిక్షం మరియు సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. దౌత్య మిషన్/పోస్ట్‌కు సంబంధించిన అధికారులపై ఆధారపడిన వారి కోసం ప్రయోజనకరమైన ఉపాధికల్పనపై భారత్ మరియు పనామా మధ్య ఒప్పందం కుదిరింది. భారత్-ఎస్ఐసీఏ ఫ్రేమ్‌వర్క్ ద్వారా అలాగే బహుళ పక్ష వేదికల్లో మరింత సహకారానికి గల అవకాశాలను అన్వేషించేందుకు కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి.

3. సాంస్కృతిక శాఖ మంత్రి గౌరవనీయ Ms. గిసెల్లి గొంజాలెజ్ విల్లరూతో భేటీ సందర్భంగా ఎంఓఎస్ (ఎంఎల్) 2021-24కు సంబంధించిన సాంస్కృతిక మార్పిడి ప్రోగ్రామ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. కెనాల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి శ్రీ అరిస్టైడ్స్ రోయోతో కలిసి ఎంఓఎస్ (ఎంఎల్) పనామా కాలువను కూడా సందర్శించారు. అమెరికాలో అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య జోన్ (ఎఫ్‌టీజడ్) అయిన కోలన్ ఎఫ్‌టీజడ్‌ను కూడా ఆమె సందర్శించారు అలాగే ఎఫ్‌టీజడ్ కార్యకలాపాలపై ఇంకా భారత్‌తో సహకారానికి సంబంధించి అవకాశం ఉన్న రంగాలపై ఆమెకు అక్కడి అధికారులు వివరించారు. పనామాకు చెందిన భారతీయ ఎంట్రప్రెన్యూర్లను ఆమె కలుసుకున్నారు అలాగే ఎఫ్‌టీజడ్‌లోని వారి షోరూమ్‌లను కూడా సందర్శించారు.

4. ప్రఖ్యాత సింటా కోస్టెరాలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి(ఐడీవై) సంబంధించిన సన్నాహాలకు (కర్టెన్ రైజర్) ఎంఓఎస్ (ఎంఎల్) నేతృత్వం వహించారు. పనామా సాంస్కృతిక శాఖ మంత్రి మరియు ఇద్దరు ఉప మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఓఎస్ హిందూ దేవాలయాన్ని సందర్శించడంతో పాటు సాంప్రదాయ గర్బాలో పాల్గొని, అశోక వృక్షాన్ని నాటారు. పనామా మరియు భారతీయ నృత్యాలు రెండింటినీ ప్రదర్శించే ఏకేఏఎం వేడుకలకు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమానికి కూడా ఆమె హజరయ్యారు. భారతీయ కమ్యూనిటీ సభ్యులతో కూడా ఆమె సంభాషించారు, లాటిన్ అమెరికాలోకెల్లా అత్యధికంగా 15,000 మంది భారతీయులు ఇక్కడ నివసిస్తున్నారు.

5. 2022 మే 1-3 తేదీల్లో హోండురాస్‌లో తన పర్యటన సందర్భంగా ఎంఓఎస్ (ఎంఎల్), హోండురాస్ ప్రెసిడెంట్ గౌరవనీయ Ms. ఐరిస్ జియామారా క్యాస్ట్రో సార్మింటోను కలుసుకున్నారు. హోండురాస్ తాత్కాలిక విదేశీ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ సహకార శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ ఆంటోనియో గార్సియాను కూడా ఆమె కలుసుకుని, వివిధ ద్వైపాక్షిక మరియు అంతర్జాతీయ అంశాలను చర్చించారు. 26.5 మిలియన్ డాలర్ల జమాస్ట్రాన్ వ్యాలీ సాగునీటి ప్రాజెక్టుకు హోండురాస్ వ్యవసాయ శాఖ మంత్రి Ms. లారా సౌజోతో కలిసి ఎంఓఎస్ (ఎంల్) శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు భారత ప్రభుత్వం రుణ సదుపాయాన్ని అందించింది. ఈ ప్రాజెక్టు 3,060 హెక్టార్ల పంట భూములకు సాగు నీటిని అందిస్తుందని అంచనా అలాగే సుమారు 1,200 మంది రైతులకు దీనివల్ల ప్రయోజనం చేకూరుతుంది.

6. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ (ఏకేఏఎం)లో భాగంగా, ఎంఓఎస్ (ఎంఎల్) హోండురాస్‌లోని అతిపెద్ద ప్రైవేట్ యూనివర్సిటీ (యూనిటెక్)లో "75 వసంతాల భారతీయ వృద్ధి పథం" అనే అంశంపై 300 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు విద్యావేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ యొక్క కొత్త విద్యా విధానం-2020 కింద సహకారానికి గల అవకాశాలను అన్వేషించేందుకు దేశంలోని 21 యూనివర్సిటీలకు చెందిన రెక్టార్లు మరియు ఉప రెక్టార్లతో కూడా ఆమె సంభాషించారు. హోండురాస్ జాతీయ యూనివర్సిటీలో నిర్వహించిన ఐడీవై 2022కు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ఎంఓఎస్ (ఎంఎల్) హజరయ్యారు అలాగే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు 2008లో భారత్ నెలకొల్పిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఈఐటీ)ను సందర్శించారు. ఇందులో ఇప్పటివరకూ 26,000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణనిచ్చారు. భారతీయ సహాయంతో 2016లో ఈ సెంటర్‌ను ఆధునీకరించారు. శాన్ పెడ్రో డి సులాలో ఉన్న భారతీయ కమ్యూనిటీతో ఎంఓఎస్ (ఎంల్) సంభాషించారు. ఇక్కడ తక్కువ స్థాయిలోనే భారతీయ పౌరులు ఉన్నప్పటికీ చాలా శక్తివంతమైన కమ్యూనిటీ ఇది.

7. చిలీలో ఎంఓఎస్ (ఎంఎల్) చిలీ విదేశాంగ మంత్రి గౌరవనీయ Ms. ఆంటోనియా ఉరెజోలా నోగుపేరాను కలుసుకుని, ద్వైపాక్షిక సంబంధాల గురించి వివరంగా చర్చలు జరిపారు. ఫార్మా, అంతరిక్షం, పునరుత్పాదక ఇంధనం మరియు వైకల్యం గల వ్యక్తుల సాధికారతకు సంబంధించి సహకారం కోసం ద్వైపాక్షిక ఒప్పందాలను సాధ్యమైనంత త్వరగా ఖరారు చేయడాన్ని సులభతరం చేసేందుకు తమ తమ అంతర్గత ప్రక్రియలను వేగవంతం చేయాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. తమ ఉమ్మడి విలువలు ఇంకా సూత్రాలకు అనుగుణంగా పసిఫిక్ కూటమి మరియు బహుళపక్ష వేదికల్లో సన్నిహితంగా కలిసి పనిచేయాలని కూడా వారు అంగీకరించారు.

8. చిలీ సాంస్కృతిక, కళలు మరియు వారసత్వ శాఖ మంత్రి గౌరవనీయ Ms. జూలియేటా బ్రాడ్‌స్కీ హెర్నాండెజ్‌తో తన సమావేశం సందర్భంగా, ఒకరి దేశంలో మరొకరు తమ సినిమాలను ప్రదర్శించడంతో సహా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో సహకరించుకోవడానికి ఇరు పక్షాలు సమ్మతించాయి. చిలీ చాంబర్ ఆఫ్ డిప్యూటీస్ స్పీకర్ గౌరవనీయ శ్రీ రౌల్ సోటో మరియు భారత్-చిలీ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ ప్రెసిడెంట్ గౌరవనీయ Ms. సికార్డినీతో కూడా ఎంఓఎస్ (ఎంఎల్) సమావేశమయ్యారు. చిలీ పార్లమెంట్ సెషన్‌లో కూడా ఎంఓఎస్ కొద్దిసేపు పాల్గొన్నారు.

9. చిలీ పరిశ్రమల ఫెడరేషన్ (సోఫోఫా) ప్రతినిధులను ఎంఓఎస్ కలుసుకున్నారు అలాగే వాణిజ్యం మరియు పెట్టుబడుల్లో పెరుగుతున్న ద్వైపాక్షిక సహకారంపై, చిలీ కంపెనీలకు గల అవకాశాలు ఇంకా భారత్‌తో వ్యాపారం చేయడం వల్ల ప్రయోజనాల గురించి చర్చించారు. చిలీలో ఉన్న భారతీయ కమ్యూనిటీతో కూడా ఆమె సంభాషించారు అలాగే ఖాదీ మరియు ఆయుర్వేద ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఇండియా @75 ఏకేఏఎం వేడుకల్లో భాగంగా ఒక మొక్కను నాటారు. చిలీలో ఐడీపై 2022కు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు.

10. పనామా, హోండురాస్ మరియు చిలీ పర్యటన, మధ్య మరియు దక్షిణ అమెరికాలోని ఈ మూడు దేశాలతో భారత్ సంబంధాలకు నూతనోత్తేజాన్ని అందించింది.

**న్యూఢిల్లీ**

**మే 08, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.